News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :263 | ఖమ్మం | ఆదివారం నవంబర్ 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అభివృద్ధికి అవకాశమివ్వండి

- భారత రాష్ట్ర సమితికి మూడుసార్లు పట్టం కట్టారు.. ఇప్పుడు కాంగ్రెస్‌ను గెలిపించండి
- జూబ్లీహిల్స్‌లో సమస్యలకు కేసీఆర్, కేటీఆర్‌లదే బాధ్యత
- పోలింగ్‌లోగా కిషన్‌రెడ్డి నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెస్తారో చూద్దాం
- బోరబండ, ఎర్రగడ్డ ప్రచార సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి





"జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఓటర్లుగా మూడుసార్లు భారత రాష్ట్ర సమితికి అవకాశమిచ్చి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారు. పేదప్రజలకు ఆయన ఎలాంటి సేవలు అందించలేదు. నాకు మంచి స్నేహితుడైనప్పటికీ ఒక్కసారి కూడా నియోజకవర్గానికి నిధులు కావాలని శాసనసభలో అడగలేదు. రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలంటూ ఎప్పుడూ లేఖ కూడా ఇవ్వలేదు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని గెలిపించండి. మీరు నవీన్ యాదవ్‌కు 30 వేల ఓట్ల మెజారిటీతో ఘనవిజయాన్ని అందించండి. నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఆయన ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తారు. ఒక్కసారి అవకాశం ఇస్తే రూ.వందల కోట్ల నిధులు తీసుకొస్తాం. అభివృద్ధి పనులన్నింటినీ నేను దగ్గరుండి చేయిస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా


వివరాలు 2లో..

# గుడిమెట్లపై గుండె ఘోష



- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది మృతి.. 25 మందికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, బాలుడు
- కార్తిక ఏకాదశి సందర్భంగా 15వేల మంది రాక
- వెళ్లడానికి, తిరిగి రావడానికి ఒకటే దారి కావడంతో ప్రమాదం





శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించగా, 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, ఓ బాలుడు ఉన్నారు. కార్తిక ఏకాదశి సందర్భంగా స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఉదయం నుంచి ఆలయం కిటకిటలాడింది. భక్తులంతా ఒకేసారి ఆలయంలోకి ప్రవేశించే క్రమంలో ఉదయం 11.45 గంటలకు తోపులాట జరిగి.. అది తొక్కిసలాటకు దారితీసింది. రెయిలింగ్ కూలడంతో ప్రమాదం: హరిముకుంద పండా అనే వ్యక్తి నిర్మించిన ఈ ఆలయాన్ని నాలుగు నెలల కిందటే ప్రారంభించారు. ఇప్పటివరకు ఏరోజూ 2వేలకు మించి భక్తులు రాలేదు. మంచిరోజు అన్న భావనతో ఒక్కసారిగా 15వేల మందికిపైగా తరలివచ్చారు. ఆలయంలోకి వెళ్లడానికి, తిరిగి రావడానికి 12 అడుగుల మెట్ల మార్గమే ఉంది. అక్కడ స్టీల్ రెయిలింగ్ ఏర్పాటుచేశారు. వెళ్లేవారు, బయటకు వచ్చేవారి తాకిడి తట్టుకోలేక రెయిలింగ్ విరిగిపోయింది. దాంతో మెట్లపై నుంచి భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారు. పడిపోయిన రెయిలింగ్ కింద కొందరు ఇరుక్కుపోయారు. తొక్కిసలాటలో

వివరాలు 2లో..

# సొంత బావ ఫోన్ ఎవరైనా ట్యాప్ చేస్తారా..?

- ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంచలన ఆరోపణలు చేసిన కల్వకుంట్ల కవిత
- తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవిత
- ఎవరైనా బావ ఫోన్ ట్యాప్ చేస్తారా అని ప్రశ్న
- అవమానించినందు వల్లే పార్టీకి దూరమయ్యానని వెల్లడి



జాగృతి అధ్యక్షురాలు కవిత బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. శనివారం ( నవంబర్ 1 ) కరీంనగర్ లో పర్యటించిన కవిత ఈమేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో తనకు అవమానం జరిగింది కాబట్టే బయటికి వచ్చానని..అన్యాయం జరిగినా భరించేదాన్నని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వార్త వినగానే కడుపులో దేవినట్లయ్యిందని అన్నారు. సొంత బావ ఫోన్ ఎవరైనా ట్యాప్ చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు కవిత. ఆత్మగౌరవం కోసమే పార్టీ నుంచి బయటికి వచ్చానని.. బీఆర్ఎస్ లో చాలామంది నేతలు, ఉద్యమకారులు అసంతృప్తితో ఉన్నారని అన్నారు కవిత. బీఆర్ఎస్ వీడి జనంబాట పట్టాక బీఆర్ఎస్ నేతలు చాలామంది తనతో టచ్ లోకి వచ్చారని అన్నారు.జనాంబాటలో భాగంగా పాత క్యాడర్ తనతో మాట్లాడుతున్నారని అన్నారు కవిత. ఇదిలా ఉండగా.. కరీంనగర్ జిల్లాలో మొంథా తుపానుతో నష్టపోయిన పంటలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. తుపాను, నిరంతర వర్షాల కారణంగా రైతులు దారుణంగా నష్టపోయారని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

వివరాలు 2లో..

# బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదు

## మీ నకిలీ వాగ్దానాలు, దబాయింపులకు జూబ్లీహిల్స్ ఓటమితో ముగింపు

## సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం



'రేవంత్.. మీ బెదిరింపులకు భయపడే తెలంగాణ ఇది కాదు. రాజకీయ బెదిరింపులకు తెలంగాణ ప్రజలు తలవంచరు. భారత రాష్ట్ర సమితిను గెలిపిస్తే అన్ని పథకాలు రద్దు చేస్తానంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. రేవంత్... యాదిపెట్టుకోండి.. జూబ్లీహిల్స్ ప్రజలు పెట్టే వాతలకు మీ చేతగాని ప్రభుత్వం ఆగమయ్యే రోజు దగ్గర్లోనే ఉంది. మీలాగా ఎగిరిపడిన ఎంతోమంది

వివరాలు 2లో..

# కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం



శ్రీకాకుళం, పెన్ సత్తా, నవంబర్ 01: జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసింది. కాశీబుగ్గ ఘటన పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తూ కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట మూలంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానన్నారు.

వివరాలు 2లో..

# అక్రమ కేసులతో మహిళలను భయపెడుతున్నారు

## ప్రభుత్వంపై ధ్వజమెత్తిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు చేసే మహిళలపై ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. గతంలో భారత రాష్ట్ర సమితి చేసిన మాదిరిగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళలను భయపెట్టేలా వ్యవహరిస్తోందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డలో రాష్ట్ర భాజపా మహిళా మోర్చా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ..

వివరాలు 2లో..

# ఐదంతస్తుల అక్రమం.. సగం నేలమట్టం

## మియాపూర్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మించిన మేర హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్ మియాపూర్‌లోని ఐదంతస్తుల అపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టిన మేర శనివారం హైడ్రా కూల్చి వేసింది. అమీన్‌పూర్‌లోని 337, 338 సర్వే నంబర్లలో హుడా అనుమతి పొందిన లేఅవుట్ ఉంది. అందులో 400 గజాల 126వ నంబరు ప్లాటును భాను కన్‌స్ట్రక్షన్స్ కొనుగోలు చేసింది. దాని వెనుక మియాపూర్ పరిధి సర్వే నంబరు

వివరాలు 2లో..

## నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి..

# 160 సీట్లు గెలుస్తాం



- ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయన్న అమిత్ షా
- గత 20 ఏళ్లలో బీహార్‌లో పురోగతికి పునాది వేశామన్న కేంద్రమంత్రి
- నితీశ్ పాలనలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయన్న అమిత్ షా

వివరాలు 2లో..

# నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి.. 160 సీట్లు గెలుస్తాం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని, నితీశ్ కుమార్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థి అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఎన్డీటీవీ నిర్వహించిన బీహార్ పవర్ ప్లే కాన్క్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ, రాజకీయ అవగాహన కలిగిన రాష్ట్రాలలో బీహార్ ఒకటని అన్నారు. ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఎన్నికల తేదీలను ప్రకటించకముందే బూత్ స్థాయి నుంచి పాట్నా వరకు అన్ని పార్టీలు ప్రచారం ప్రారంభించాయని తెలిపారు. గత 20 ఏళ్లలో బీహార్‌లో అభివృద్ధికి పునాది వేశామని ఆయన పేర్కొన్నారు.నితీశ్ కుమార్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని ప్రజలందరూ చెబుతున్నారని అమిత్ షా అన్నారు. గంగానదిపై నాలుగు వంతెనలు నిర్మించామని, మరో పది వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని, ఇది సాధ్యమవుతుందని ఎవరూ ఊహించలేదని తెలిపారు. గతంలో దోపిడీలు, హత్యలు జరిగేవని, ఎన్డీయే
హయాంలో అవి ఆగిపోయి అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు.ఉపాధి అవకాశాలను వివిధ మార్గాల్లో సృష్టించవచ్చని అమిత్ షా అన్నారు. తేజస్వి యాదవ్ 2 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నారని, అది బీహార్ బడ్జెట్‌ను చూస్తే సాధ్యం కాదని అన్నారు. ఆ హామీని నెరవేర్చడానికి ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ కంటే నాలుగు రెట్లు ఎక్కువ అవసరమని ఆయన పేర్కొన్నారు. బీహార్ నుంచి వలసలు తగ్గాలంటే ఇక్కడే స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించాలని అమిత్ షా సూచించారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ముందుకు వెళుతున్నామని చాలాసార్లు స్పష్టం చేశామని అమిత్ షా అన్నారు. ఎన్డీయే గెలుస్తుందని, ఆయనే ముఖ్యమంత్రి అని
ఆయన పునరుద్ఘాటించారు. గెలిచిన తర్వాత రాజ్యాంగ ప్రక్రియ ప్రకారం ముందుకు వెళతామని తెలిపారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 160 సీట్లలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన సీట్లను ప్రతిపక్షాలు, ఇతర పార్టీలు పంచుకుంటాయని ఆయన అన్నారు.

గత ఐదేళ్లలో ఏం చేశాం, తదుపరి ఐదేళ్లలో ఏం చేస్తామనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తమ బలం గురించి ఆలోచించకుండా, కూటమి భాగస్వాములతో కలిసి పనిచేయడమే బీజేపీ విధానమని ఆయన స్పష్టం చేశారు. మహాఘట్‌బంధన్ అధికారంలోకి వస్తే తిరిగి జంగిల్ రాజ్ వస్తుందని హెచ్చరించారు. బీహార్ ప్రజలు ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

# గుడిమెట్లపై గుండె ఘోష

మొదటి పేజీ తరువాయి

భక్తులు కాళ్ల కింద నలిగిపోయి ఊపిరాడక విలవిల్లాడిపోయారు. ఆలయ ఆవరణలో వారి హాహాకారాలు మిన్నంటాయి. ఘటనా స్థలంలోనే ఏడుగురు, ఆసుపత్రిలో మరో ఇద్దరు చనిపోయారు. గాయపడిన వారిలో చాలామందికి కాళ్లు, చేతులు విరిగిపోయాయి. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని టెక్కలి, శ్రీకాకుళం ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు పలాస ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు.

**బాధితులకు అచ్చెన్న ఓదార్పు**

విషయం తెలియగానే నందిగాం మండలంలో పింఛన్ల పంపిణీలో ఉన్న మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి ఓదార్చారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆలయం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి వివరాలు తెలుసుకుని.. సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

**ఏప్రిల్‌లోనే ప్రారంభం.. అంతలోనే విషాదం**

కాశీబుగ్గలోని విజయ వేంకటేశ్వరాలయాన్ని 'ఉద్దానం చిన్న తిరుపతి'గా పిలుస్తారు. దీన్ని కాశీబుగ్గకు చెందిన హరిముకుంద పండా తన ఎస్టేట్‌లోని 12.40 ఎకరాల్లో నిర్మించారు. ఓసారి తిరుపతి వెళ్లినప్పుడు శ్రీవారి దర్శనం సరిగ్గా జరగలేదు. దాంతో తానే ఆలయం కట్టాలనుకుని.. 2017లో పునాది వేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న ఆలయాన్ని ప్రారంభించారు. 2వేల మంది సామర్థ్యం ఉన్న ఈ ఆలయానికి ఏకాదశి సందర్భంగా 15వేల మందికి పైగా రావడంతో తోపులాట చేసుకుంది. ఘటన జరిగాక ఆలయ ఆవరణలోనే ఉన్న 92 ఏళ్ల హరిముకుంద పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు.

**అసలు ఊహించలేదు**

ఆలయానికి రోజుకు రెండువేల మంది వరకు వస్తుంటారు. భక్తులకు ప్రసాదవితరణ చేసి పంపిస్తాను. ఇలా జరగడం దురదృష్టకరం. ఇంతమంది వస్తారని అసలు ఊహించలేదు. అందుకే పోలీసులకూ సమాచారం ఇవ్వలేదు.

**మృతుల వివరాలు**

ఏదూరు చిన్నమ్మి (50), రామేశ్వరం, టెక్కలి మండలం
రాపాక విజయ (48), పిట్టలసరియా, టెక్కలి మండలం
మురిపింటి నీలమ్మ (60), దుక్కవానిపేట, వజ్రపుకొత్తూరు మండలం
దువ్వు రాజేశ్వరి (60), బెల్లుపటియ, మందస మండలం
చిన్ని యశోదమ్మ (56), శివరాంపురం, నందిగాం మండలం
రూప (21), గుడ్డిభద్ర, ఒడిశా
బోర బృంద (67), బోయవీధి, మందస
డొక్కర అమ్ములమ్మ (55), సూర్యాకాలనీ, పలాస
లొట్ల నిఖిల్ (13), బెంకిలి, సోంపేట మండలం

**సీఎం తీవ్ర దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

కాశీబుగ్గలోని ఆలయంలో తొక్కిసలాటపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లిలో 'పేదల సేవలో' కార్యక్రమానికి హాజరైన సీఎం ఈ దుర్ఘటనపై స్పందించారు. కార్యక్రమానికి ముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు. 'ఒక ప్రైవేట్ వ్యక్తి నిర్మించిన ఆలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చి ఉంటే భద్రత కల్పించి ఉండేవారు. ప్రతి ఒక్కరి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొందరు వ్యక్తుల కారణంగా ఇంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఘటనకు కారకులపై తగిన చర్యలు తీసుకుంటాం' అని సీఎం పేర్కొన్నారు.

**తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని సంతాపం**

**బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మోదీ**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆలయంలో జరిగిన దుర్ఘటనలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసినట్లు పేర్కొన్నారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పీఎంఎన్ఆర్ఎఫ్ ద్వారా మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50 వేలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.
ఆలయంలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విచారం వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ కార్యకర్తలు సహాయ చర్యల్లో పాల్గొనాలి**
**– రాహుల్‌గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత**

ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకోవడం కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించి బాధితులకు తగిన సహాయ, సహకారాలు అందించాలి. ఆ ప్రాంతంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలి.

# అభివృద్ధికి అవకాశమివ్వండి

- మొదటి పేజి తరువాయి

శనివారం ఆయన బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో నిర్వహించిన కూడలి సమావేశాల్లో ప్రసంగించారు. "జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక సందర్భంగా మాగంటి సునీతను గెలిపించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు సానుభూతి అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. సొంత ఆడబిడ్డను కుటుంబం నుంచి, పార్టీ నుంచి వెలివేసిన కేటీఆర్, హరీశ్‌రావు మాయమాటలు చెబుతున్నారు. వారి కల్లబొల్లి మాటలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలి.

**ఇక్కడి సమస్యలు.. వారి పాపమే**

గత ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి కారును షెడ్డుకు పంపారు. దీంతో సహనం కోల్పోయిన బిల్లా..రంగాలు బెంజ్ కార్లు వదిలేసి జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఆటోల్లో తిరుగుతున్నారు. నియోజకవర్గంలో తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలున్నాయంటూ ప్రచారం చేస్తున్నారు. ఇవి కొత్తగా రాలేదు. భారత రాష్ట్ర సమితి నాయకులు అభివృద్ధి, సంక్షేమాలను గాలికి వదిలేశారు. ప్రతి డివిజన్‌లోనూ సమస్యలు పేరుకుపోయాయంటే తండ్రీకుమారులదే బాధ్యత. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్‌కార్డులిచ్చాం. ఓఆర్ఆర్ , శంషాబాద్ విమానాశ్రయం, మెట్రోరైల్ మేమే తెచ్చాం. ఇక హైదరాబాద్‌లో గరీబోళ్ల గుండె చప్పుడు పి.జనార్దన్‌రెడ్డి మరణిస్తే ఉపఎన్నికలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని నిలబెట్టింది. అప్పుడు సానుభూతి గుర్తుకు రాలేదా? పీజేఆర్ చేసిన సేవలకు గుర్తుగా బోరబండ కూడలిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తాం. పీజేఆర్‌లా పేద ప్రజలకు సేవ చేయాలంటే నవీన్ యాదవ్‌ను గెలిపించాలి.

**జూబ్లీహిల్స్‌కు ఎన్ని నిధులిచ్చారో కిషన్‌రెడ్డి చెప్పాలి**

కేంద్రమంత్రిగా రెండోసారి పనిచేస్తున్న కిషన్‌రెడ్డి.. ఆయన నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్‌కు ఎన్ని నిధులిచ్చారో లెక్కచెప్పాలి. పోలింగ్‌లోగా నియోజకవర్గానికి ఎన్ని పైసలు తెస్తారో చూద్దాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే మీకెందుకు ఇబ్బంది? మైనార్టీల ఓట్లు మీకు రావు. భారత రాష్ట్ర సమితికి ఓట్లు వేయించేందుకే ఇదంతా చేస్తున్నారు. ఉప ఎన్నికలో భాజపా డిపాజిట్ కోల్పోవడం ఖాయం. అంతేకాదు.. 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ చెప్పిన ఆ పార్టీకి ఓట్లు వేయకండి. ఈ ఎన్నికల్లో ఒకవైపు మోదీ, కేసీఆర్.. మరోవైపు రాహుల్, రేవంత్‌రెడ్డి ఉన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకోండి' అంటూ ఓటర్లకు సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మంత్రి అజారుద్దీన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదంతస్తుల అక్రమం.. సగం నేలమట్టం

- మొదటి పేజి తరువాయి

101లో ప్రభుత్వ భూములు ఉంటాయి. భాను కన్‌స్ట్రక్షన్ యజమానులు.. హుడా లేఅవుట్‌లోని ప్లాటును, మియాపూర్ సర్వే నం.101లోని 473 గజాల భూమిని కలిపి ప్రహరీ నిర్మించారు. 2014లోనే ఎల్ఆర్ఎస్ పూర్తయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, నకిలీ డీడీలు తయారు చేసి అమీన్‌పూర్ మున్సిపాలిటీ నుంచి నిర్మాణ అనుమతులు తీసుకున్నారు. అక్రమంగా ఐదంతస్తుల భవనాన్ని నిర్మించడంతో స్థానికుల నుంచి మున్సిపాలిటీకి ఫిర్యాదు వెళ్లింది. మున్సిపాలిటీ అధికారులు అనుమతులు రద్దు చేశారు. హెచ్ఎండీఏ అధికారులు నోటీసులు ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌లో కేసు సైతం నమోదైంది. అయినా నిర్మాణ పనులు ఆగలేదు. గృహ ప్రవేశమే తరువాయి అనుకున్న సందర్భంలో.. హెచ్ఎండీఏ, మున్సిపాలిటీల ఫిర్యాదుతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అక్రమ నిర్మాణంపై దృష్టిసారించారు. క్షేత్రస్థాయిలో హైడ్రా, రెవెన్యూ, హెచ్ఎండీఏ, అమీన్‌పూర్ మున్సిపాలిటీ అధికారులు సర్వే చేపట్టగా.. సర్కారు భూమిలోకి అపార్ట్‌మెంట్ చొచ్చుకొచ్చినట్లు తేలింది. జేసీబీతో కూల్చితే భవన సముదాయమంతా కుప్పకూలుతుందని.. హైడ్రాలిక్ కాంక్రీట్ క్రషర్ పరికరంతో కూడిన భారీ యంత్రం సాయంతో ప్రభుత్వ భూమిలో నిర్మించిన 10 3బీహెచ్‌కే, 5 2బీహెచ్‌కేలను నేలమట్టం చేశారు.

# బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదు

- మొదటి పేజి తరువాయి

నియంతలు పతనం అయ్యారు. మీరు కూడా మినహాయింపు కాదు. ఓటమి భయంతో నియంత్రణ కోల్పోయి మీరు అహంకారంతో మాట్లాడుతున్నారు. మీ నకిలీ హామీలు, బెదిరింపు రాజకీయాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో ముగుస్తాయి. మీ పదవి తాత్కాలికమే.. రెండేళ్లైపోయింది.. ఇక్కడ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాకుండా ఓడిస్తే 500 రోజుల్లో కేసీఆర్ సీఎంగా తిరిగి వస్తారు. జూబ్లీహిల్స్‌లో ఎవరైనా కాంగ్రెస్ నేతలు ప్రజలను భయపెడితే తెలంగాణ భవన్ ఎప్పుడూ తెరిచే ఉంటుంది' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రహ్మత్‌నగర్ డివిజన్‌లో శనివారం రాత్రి నిర్వహించిన రోడ్ షోలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "ఒక్కసీటు కోసం సీఎం, 14 మంది మంత్రులు గల్లీ గల్లీ తిరుగుతున్నారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క మంచి పనీ చేయలేదు. ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూనే పురుషుల నుంచి రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తోంది. మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

**తీన్ నంబరు కారు.. మిగతావి బేకార్**

గత పదేళ్లలో మేము కూడా ఎన్నో ఎన్నికల్లో పాల్గొన్నాం. ఓటేయకపోతే పథకాలు బంద్ చేస్తామని బెదిరించామా? కానీ రేవంత్‌రెడ్డి ప్రజలను బెదిరిస్తున్నారు. ఆయనది కాంగ్రెస్‌తో ఉన్నది ఫేక్ బంధం.. భాజపాతో ఉన్నది పేగుబంధం. గత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గోపీనాథ్‌కు ఆరువేల ఆధిక్యం ఇచ్చిన డివిజన్ ఇది. ఈసారి మెజారిటీ రెట్టింపు అవుతుంది. ప్రతి సర్వే భారత రాష్ట్ర సమితి భారీ మెజారిటీతో గెలుస్తుందని చెబుతోంది. తాజాగా ఓ సర్వే వచ్చింది. మన గెలుపు భారీగా ఉండబోతోంది. దివంగత గోపీనాథ్ రూ.కోట్ల విలువ చేసే భూములను కాపాడారు. కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించండి. బ్యాలెట్‌లో మూడో నంబరులో కారు గుర్తు ఉంది. తీన్ నంబరు కారు.. మిగతావి బేకార్" అని కేటీఆర్ అన్నారు.

# కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం

మొదటి పేజీ తరువాయి

ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేయడమైంది. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుంది. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటన పై ప్రభుత్వం విచారణ చేపడుతుంది. కార్తీక మాసంలో రాష్ట్రం లోని శైవ క్షేత్రాలతో పాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.

# తిరువూరు రచ్చ... టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందుకు కొలికపూడి, కేశినేని చిన్ని

తెలుగుదేశం పార్టీలో ఇటీవల చర్చనీయాంశమైన తిరువూరు నియోజకవర్గ వివాదంపై అధిష్ఠానం దృష్టి సారించింది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య నెలకొన్న విభేదాలపై ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. పార్టీ ఐక్యతకు భంగం కలిగించే ఇలాంటి పరిణామాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేస్తూ, ఇద్దరు నేతలను క్రమశిక్షణ కమిటీ విచారణకు పిలిచారు.
చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ క్రమశిక్షణ కమిటీ ఈ నెల 4వ తేదీన ఇద్దరు నేతలతో వేర్వేరుగా సమావేశం కానుంది. అదే రోజు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, సాయంత్రం 4 గంటలకు ఎంపీ కేశినేని చిన్ని కమిటీ ముందు హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ముఖ్యంగా, అనుచరులను ఎవరినీ వెంట తీసుకురాకుండా వ్యక్తిగతంగానే విచారణకు రావాలని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ సమావేశంలో వివాదానికి దారితీసిన కారణాలు, బహిరంగ విమర్శల వెనుక ఉద్దేశాలపై కమిటీ ఆరా తీయనుంది.రెండు వారాల క్రితం ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి ఒకరిపై ఒకరు బహిరంగంగా విమర్శలు చేసుకున్నారు. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న కొలికపూడికి, ఇటీవలే పార్టీలో చేరి ఎంపీగా గెలిచిన కేశినేని చిన్నికి మధ్య సమన్వయ లోపం ఈ వివాదానికి కారణమైంది. ఈ ఘటన పార్టీ శ్రేణుల్లో గందరగోళానికి దారితీయడంతో అధిష్ఠానం దీనిని తీవ్రంగా పరిగణించింది.పార్టీలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే చంద్రబాబు, నేతల మధ్య ఐక్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. పార్టీ బలోపేతానికి అంతర్గత కలహాలు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించాలని అధిష్ఠానం భావిస్తోంది. క్రమశిక్షణ కమిటీ విచారణ అనంతరం ఇద్దరు నేతలకు 'తగిన' సూచనలు చేయడంతో పాటు, అవసరమైతే చర్యలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఏపీలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు.. 21 మందికి కొత్త పోస్టింగ్‌లు

మొదటి పేజీ తరువాయి

ప్రకారం.. విశాఖపట్నం సిటీ డిప్యూటీ కమిషనర్‌గా మణికంఠ చందోలు, విజయవాడ సిటీ డిప్యూటీ కమిషనర్‌గా కృష్ణకాంత్ పటేల్ నియమితులయ్యారు. సైబర్ క్రైమ్, సీఐడీ ఎస్పీగా అధిరాజ్‌సింగ్ రాణా, ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె. శ్రీనివాసరావు, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా ఈ.జి అశోక్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.వీరితో పాటు మరికొందరికి కూడా కీలక పోస్టింగ్‌లు ఇచ్చారు. విజయవాడ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్‌గా షేక్ షరీన్ బేగం, మహిళల భద్రత విభాగం సీఐడీ ఎస్పీగా వి.రత్న, విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా రవిశంకర్ రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఆర్.గంగాధర్ రావు, ఆర్గనైజేషన్స్ అసిస్టెంట్ ఐజీగా టి.పనసారెడ్డి, ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ అసిస్టెంట్ ఐజీగా పి.వెంకటరత్నం నియమితులయ్యారు.డీజీపీ కార్యాలయంలో ట్రైనింగ్ అసిస్టెంట్ ఐజీగా ఎం.సత్తిబాబు, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో రూరల్ డిప్యూటీ కమిషనర్‌గా బి.లక్ష్మీనారాయణ, ఈగల్ ఎస్పీగా కేఎమ్ మహేశ్వర రాజు, ఎన్టీఆర్ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్స్ కమిషనర్‌గా కృష్ణ ప్రసన్న బాధ్యతలు చేపట్టనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు ఎస్పీగా పంకజ్ కుమార్ మీనా, శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్పీగా సురన అంకిత మహావీర్, జంగారెడ్డి గూడెం ఏఎస్పీగా ఆర్ సుస్మిత, చింతూరు ఏఎస్పీగా హేమంత్ బొడ్డు, పార్వతీపురం ఏఎస్పీగా మనీషా వంగలరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# అక్రమ కేసులతో మహిళలను భయపెడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

"భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు మజ్లిస్‌కు వంగి సలాం కొడుతున్నాయి. హైదరాబాద్‌ను సింగపూర్, ఇస్తాంబుల్‌లా మారుస్తానని చెప్పిన కేసీఆర్ చివరికి ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. రెండు పడక గదుల ఇళ్ల పేరిట దగా చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గం తీవ్రమైన సమస్యల్లో ఉంది. కాంగ్రెస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు యువతకు రూ.4 వేలు, మహిళలకు రూ.2500, స్కూటీలు, తులం బంగారం, పావలా వడ్డీ రుణాలు ఏమయ్యాయి? మోసం చేసి మళ్లీ ఓట్ల కోసం వస్తున్న భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ నాయకులను మహిళలు నిలదీయాలి. బంగారు తెలంగాణ అని చెప్పిన కేసీఆర్ తన కుటుంబాన్ని మాత్రమే బంగారం చేసుకున్నారు. మహిళలు, రైతుల గురించి అనుక్షణం ఆలోచిస్తున్నది ప్రధాని మోదీ మాత్రమే. ప్రజల కోసం నిరంతరం ఆలోచించే భాజపాకు ఓటెయ్యాలి" అని ఆయన అభ్యర్థించారు. సమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, ఉపాధ్యక్షురాలు ఎస్.సునీత, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌ఛార్జి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

**కోల్ ఇండియా దేశానికే గర్వకారణం: కిషన్‌రెడ్డి**

50 ఏళ్లుగా దేశానికి కోల్ ఇండియా ఎనలేని సేవలు అందించిందని.. ప్రపంచంలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా ఎదిగిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కోల్ ఇండియా లిమిటెడ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోల్‌కతాలో శనివారం నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ఆన్‌లైన్‌లో పాల్గొని ప్రసంగించారు. కోల్ ఇండెక్స్ ఆధారిత ట్రేడింగ్ విధానం ద్వారా బొగ్గు ధరల్లో పారదర్శకత తీసుకొచ్చామని చెప్పారు.

# సొంత బావ ఫోన్ ఎవరైనా ట్యాప్ చేస్తారా..?

- మొదటి పేజి తరువాయి

నెలల తరబడి కొనుగోళ్లు జరగకపోవడం, వర్షాలతో ధాన్యం తడిసి ముద్దవుతుండటం లాంటి సమస్యలు రైతుల జీవితాలను దయనీయంగా మారుస్తాయని కవిత అన్నారు.

ధాన్యం మొలకలు వచ్చి, బూజు పట్టి, తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యం కూడా కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. . ఎకరాకు ప్రభుత్వం రూ.10 వేలు పరిహారం ఇస్తానంటోందని.. అది ఏ మూలకు సరిపోదన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు కవిత.

## భద్రాచలం పట్టణంలోని దారుణం....

- ముగ్గురు మహిళలపై కత్తితో దాడి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,నవంబర్ 01,**భద్రాచలం పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీ మూడో లైన్ లో ఫాతిమా అనే మహిళ పై ఆమె అల్లుడు కత్తితో దాడి చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళితే..... ఫాతిమా అల్లుడు ఫాతిమా పై దాడి చేసి, అక్కడే ఉన్న అతని భార్య గొంతు కోసినట్లు తెలుస్తుంది...

అదే సమయంలో ఇంట్లో ఉన్న మరొక వృద్ధురాలుపై కూడా దాడి చేసినట్లు తెలుస్తుంది..... దాడిలో ఫాతిమా, అతని కూతురుకి తీవ్ర గాయాలు కాగా వైద్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి స్థానికులు తీసుకు వెళ్లినట్లు తెలుస్తుంది. చెడు వ్యసనాలు, పేకాట, అప్పులు చేసి మద్యానికి బానిసై మద్యం మత్తులో కుటుంబ సభ్యులపై అల్లుడు ఖాసిం దాడి...

## భారీ ర్యాలీ బస్టాండ్ ఎదుట ధర్నా కార్యక్రమం

- ఏబీవీపీ దేవరకొండ శాఖ
- పెండింగ్ లో ఉన్న 8500కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి




**, సి కె న్యూస్, నల్గొండ జిల్లా ప్రతినిధి:** ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో నగరంలో ఉన్నటువంటి పలు కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ మరియు బస్టాండ్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ గారు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శ

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మధిర ఒక బాంబుల కొట్టు వ్యాపారి..

- మొబైల్ కి వచ్చిన లింక్ ఓపెన్ చేయగానే తన అకౌంట్ నుండి రూ. 9.90 లక్షల రూపాయల కొట్టేసిన సైబర్ నేరగాళ్లు..
- ఖమ్మం సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్న బాధిత వ్యాపారి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మధిర పట్టణ లో ఒక బాంబుల కొట్టు వ్యాపారి సెల్ ఫోన్ కి శుక్రవారం రాత్రి ఒక లింకు రావడంతో దానిని ఓపెన్ చేయటంతో తన అకౌంట్ నుండి తొమ్మిది లక్షల ఇరవై వేల రూపాయలు డ్రా చేసినట్టు మెసేజ్ వచ్చింది. దీంతో ఆందోళన చెందిన సదరు వ్యాపారి స్థానిక మధిర టౌన్ పోలీసులను ఆశ్రయించగా సైబర్ నేరగాళ్లు పని అని ధ్రువీకరించారు. దీంతో బాధిత వ్యాపారి ఖమ్మం సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ప్రజలారా ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైతులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే. రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలి.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 01.** మీడియాతో మాట్లాడుతూ.

మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగిందనీ నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు.

ఇటీవల మొంథా తుపాన్

కారనంగా వలిగొండ మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రవేశపెడితే రైతులకు లాభసాటీగా ఉంటుందని. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరినారు.

## ఎ. ఎం. సి. చైర్మన్, డైరెక్టర్ లకు సత్కారం



**పలమనేరు, నవంబర్ 1, సి కె న్యూస్:** పలమనేరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కె. రాజన్న(ఆలకుప్పం), డైరెక్టర్ శంకరప్పలను శనివారం మధ్యాహ్నం చైర్మన్ స్వగ్రామమైన ఆలకుప్పం లో వాల్మీకి సంఘ నేతలు ఘనంగా సత్కరించారు. చైర్మన్, డైరెక్టర్ లను గజమాల, శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నేతలు మాట్లాడుతూ పలమనేరు మార్కెట్ కమిటీకి మొట్టమొదటిసారిగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కె. రాజన్నను చైర్మన్ గా, శంకరప్పను డైరెక్టర్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా పలమనేరు శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ రాష్ట్ర నాయకులు మరియు పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.భాస్కర్, మాజీ సర్పంచ్ జి. శ్రీనివాసులు, మామడుగు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు బాలకృష్ణ, గంగవరం బాలాజీ, రొంట కుంట్ల నరసింహులు, చిన్నూరు అశోక్, మునస్వామి, టి. బైరప్ప లు పాల్గొన్నారు.

## చింతకాని రైల్వే స్టేషన్ సెంటర్లో ఇందిరా మహిళా స్త్రీ శక్తి టీ స్టాల్. ప్రారంభోత్సవము.

- ముఖ్య అతిథిగా పాల్గొన్న తాసిల్దార్ బాబ్జీ ప్రసాద్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రంలో ఐకెపి వారి నుండి పొదుపు సంఘం ద్వారా దేశ బోయిన భాగ్యలక్ష్మి కి మంజూరైనటువంటి ఇందిరా మహిళా స్త్రీ శక్తి టీ స్టాల్ ను తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్,మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు,చింతకాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కెఅబ్దుల్ మజీద్,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్.కె కాసిం,చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ నెంబర్లు దేశ బోయిన వెంకటేశ్వర్లు,తోము బిక్షం,పెద్దగౌడ్ల వెంకటనారాయణ,చెరుకుపల్లి రాంబాబు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టా శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరికంటి బసవయ్య బచ్చు వెంకట్ నరసయ్య కోలా శ్రీను ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో శవాన్ని బయటపడేసిన దుండగులు



**నవంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పట్టణానికి చెందిన కర్రె నాగమణి 70 సంవత్సరాల వృద్ధురాలు నిన్న ఉదయం చనిపోగా చేగుంటలోని వైకుంఠధామం లో అంతిమ సంస్కారాలు వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈరోజు ఉదయం అంతిమ సంస్కారాల కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులు వైకుంఠధామం వెళ్లి చూడగా సగం కాలిన శవం పై చితిపై నీళ్లు పోసి శవాన్ని దుండగులు బయట పడవేశారు.మొన్న చనిపోయిన పక్కన ఉన్న చితిలోని శతాధిక వృద్ధురాలు మురాడి నర్సమ్మ తల భాగం లో చితాభస్మం మొత్తం దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ చర్యల పట్ల చేగుంట గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చేగుంట ఎస్. ఐ చైతన్యరెడ్డి ఆదేశానుసారం చేగుంట పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసు వారు దుండగులను పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో మరే కుటుంబానికి ఇలా జరగకుండా చూడాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి గోవిందరావు పరామర్శించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని జగన్నాధపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి గోవిందరావు.. కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాదులో చికిత్స తీసుకొని జగన్నాధపురం లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న గోవిందరావు ని జిల్లా మరియుమండల కాంగ్రెస్ నాయకులు వారిని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు సలహాలు సూచించారు..

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్.. మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బందెల నాగార్జున. వత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్.కె కాసిం సాహెబ్ జగన్నాధపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి నాగేశ్వరరావు తాళ్లూరి వెంకయ్య పాల్గొన్నారు

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా నవంబర్ 3వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాలలో భాగంగా , నవంబర్ 1న ధ్వజారోహణం, శేషవాహన సేవ, భేరీ పూజా, దేవతాహ్వానం, 2న హనుమత్ వాహన సేవ, 3న ఉదయం 11గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, 4న సుదర్శన నారసింహ ఇష్టి, 5న చక్రతీర్థం, గరుడ వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నామని వేలాది మంది భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు పత్రికా ప్రకటనలో కోరారు

## గుండ్ల జయరాజుకు ఘనంగా నివాళు లర్పించిన తోటి గ్రామపంచాయతీ కార్మికులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలోని చినమండవ గ్రామ పంచాయతీ లో పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న %వీజూ౩% గుండ్ల జయరాజు మృతికి మండలంలో గల తోటి కార్మికులు మృత దేహాన్ని సందర్శించి,సంతాప సూచకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి,పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు... మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు..ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి జయరాజు కుటుంబానికి రావల్సిన బెనిఫిట్స్ ను త్వరగా ఇప్పించేలా కృషి చేయాలని, జయరాజు స్థానంలో వారి కుటుంబ సభ్యులలో ఒకరిని గ్రామ పంచాయతీ విధుల్లోకి తీసుకోవాలని,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ను కోరారు...మృత దేహాన్ని సందర్శించి,నివాళులర్పించి, దహన సంస్కారాల నిమిత్తం తక్షణ ఆర్థిక సాయం అందించిన %వీజూఎశీ% చుంచు శ్రీనివాసరావు, %వీజూశీ% పర్వీన్ కైసర్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ లకు యూనియన్ జిల్లా,మండల కమిటీ ల తరపున ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు సూర్యప్రకాష్, భహాటం ఫణిరాజు,కె నాగేశ్వర్రావు,టి వేంకటేశ్వర్లు, కె సైదులు తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

## పి ఎ సి ఎస్ నాగలవంచ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మరియు మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ %డ% చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అంబటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొవాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో %జజూ% శ్రీనివాస్‌రావ, %వీ=ా% బాబ్జి ప్రసాద్ ,చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు డైరెక్టర్లు. సంఘ పాలక వర్గ సభ్యులు

చింతకాని మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## బ్లాక్ మెయిల్ జర్నలిజాన్ని సహించేది లేదు....

- మధిర ప్రధాన ప్రెస్ క్లబ్
- ప్రజల సమస్యలపై రాసే జర్నలిస్టులకు అండగా ఉంటాం.
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు ఉండాలి...





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రజలను అధికారులను బ్లాక్ మెయిల్ చేసే నకిలీ జర్నలిస్టులపై అధికారులు తీసుకునే చట్టపరమైన చర్యలను తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కొంగర మురళి, మిరియాల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి, చేకూరి వినోద్ అన్నారు.

శనివారం స్థానిక భవాని హోటల్లో ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై స్పందించి వార్తలు రాసేవారికి అండగా ఉంటామన్నారు. ప్రజలను బ్లాక్ మెయిల్ చేసే నకిలీ జర్నలిస్టులపై అధికారులు తీసుకునే చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ పై ఉందని వారు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఈనెల 9వ తారీఖున మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విహారయాత్రకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం,రావూరి కృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్, , వేములకొండ రాము,ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్, తలారి రమేష్, కటికల శ్యామ్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వి. రామారావు, చావా నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రాపల్లి పంచాయతీ కార్యదర్శినీ సస్పెండ్



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**బోనకల్ మండలం రావినూతల పంచాయితీ నిధులు దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శి నాయుడు వెంకట్రావమ్మ

ప్రస్తుతం డిప్యూటేషన్ పై రాపల్లి పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న వెంకట్రావమ్మ ..

గతంలో రావినూతల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో పిఎఫ్ఎంఎస్ నిధులు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ కావడంతో ఆమెను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# దేవునూరు గ్రామంలో రైతులను పరామర్శించిన స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

**సి కె న్యూస్ నవంబర్ 1 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**

ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద ప్రవాహానికి దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించి, పంటలను నష్టపోయిన రైతులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. రైతులు ఎమ్మెల్యే తో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా, ముందస్తు చర్యలు తీసుకోకుండా ఒకేసారి ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి 8గేట్లు ఎత్తడం వల్లే ఆస్తి నష్టం, పంట నష్టం జరిగిందని తెలిపారు. వరద ప్రవాహం వచ్చిన తీరును, వరదలో కొట్టుకుపోయిన పంటలను ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ గేట్లు ఎత్తడం వల్ల భారీగా వరదనీరు వచ్చి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఓదార్చి భరోసా కల్పించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టపోయిన రైతుల వివరాలను, పశు సంవర్ధకశాఖ అధికారులు పశువులను కోల్పోయిన రైతుల వివరాలను వెంటనే సేకరించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. నీటి విడుదల పై విచారణ జరిపించి బాధ్యుల పైన చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.రైతులకు సమాచారం ఇవ్వకుండా రిజర్వాయర్ గేట్లు ఎత్తిన నీటిపారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ఉధృతుని అంచనా వేయడంలో వైఫల్యం అయ్యారని, ముందస్తు జాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని తెలిపారు. వరద నీరు వెళ్లే కాలువను రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో కాలువ వెడల్పు చేయాలని సూచించారు.వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టును వెంటనే మారమ్మత్తులు చేపట్టాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు అవసరమైతే ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టాలని అందుకు కలెక్టర్ తో స్వయంగా మాట్లాడుతానని అధికారులకు తెలిపారు. 15రోజులలో రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, పశు సంవర్ధక శాఖ అధికారులతో పాటు తహసీల్దార్, ఎంపిడివో, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## పోతినేని సుదర్శన్ లాంటి నాయకుల వల్లే హత్యా రాజకీయాలు పెరుగుతున్నాయి: బీపీ నాయక్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

పోతినేని సుదర్శన్ లాంటి నాయకుల నోటి దురుసు వల్ల పొలాల్లో సమాధుల రూపంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు మిగిలిపోయారు.

భట్టి విక్రమార్క పైన పోతినేని సుదర్శన్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరం, బాధాకరం.

పోలీస్ కుక్కల కంటే ముందే, పోతినేని సుదర్శన్ హంతకులను పసిగట్టారా

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సామినేని రామారావు హత్య, అత్యంత బాధాకరం, దురదృష్టకరం.

-రామారావు కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి సంతాపం. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుంది.

ఎలాంటి ఆధారాలు లేకుండా, ఎలాంటి విచారణ జరగకుండా, ఎలాంటి విశ్లేషణ జరగకుండా పోతినేని సుదర్శన్ లాంటి నాయకులు నోటి దురుసుతో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ప్రజాస్వామ్యానికి హానికరం.

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధేయ మార్గంలో నడిచేవారు. హత్య రాజకీయాలు ప్రోత్సహించాల్సిన అవసరం మాకు లేదు.

హత్య రాజకీయాలు చేస్తున్న వ్యక్తులే హత్య రాజకీయాలు జరుగుతున్నాయి అనడం విడ్డూరం.

దక్షిణ భారతదేశంలో సిపిఎం పార్టీకి కిల్లర్ పార్టీ అని పేరు ఉంది. కేరళలో 172 హత్య రాజకీయాలు చేసింది సిపిఎం పార్టీ అని రికార్డులు చెబుతున్నాయి

తెల్దార్ పల్లి లో కూడా సిపిఎం పార్టీ హత్య రాజకీయం చేసి, మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని చెప్పి కేసుల నుండి తప్పించుకున్నది నిజం కాదా?భట్టి విక్రమార్క ని, శుద్ధ పూస ముద్దపప్పు అని వ్యంగంగా మాట్లాడడం పోతినేని సుదర్శన్ కుసంస్కారానికి ప్రతీక.

హత్యలను ప్రేరేపించిన, హత్యలో ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతటి వాడి ఉన్న చట్టం నుంచి తప్పించుకోలేరు.–


పోలీస్, న్యాయవ్యవస్థ చట్టబద్ధంగా పనిచేస్తుంది దోషులను కఠినంగా శిక్షిస్తుందని మాకు నమ్మకముంది.

పోతినేని సుదర్శన్ ఎలాంటి ఆధారాలు లేకుండా, జరిగిన హత్యలకు కాంగ్రెస్ పార్టీకి ముడి పెట్టడం వారికి తగదు.

ప్రత్యక్షంగా దాడులు చేస్తాం ప్రతీకారం తీర్చుకుంటాం అన్న మాటలు ప్రజాస్వామ్యంలో పనికిరావు.

కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన పోతినేని సుదర్శన్ ను తక్షణమే అరెస్టు చేయాలి. హింసను ప్రేరేపించే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని వెంటనే అదుపులో తీసుకొని విచారించాల్సిందిగా సిపి ని కోరడం జరిగింది.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకై ప్రచారంలో పాల్గొన్న, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**నవంబర్ 01 (సి కే న్యూస్) చేగుంట:**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేగుంట మండల నాయకులు ఇంచుట ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు, వారు కాంగ్రెస్ పార్టీ గెలవాలనే సంకల్పంతో, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి షేక్ పేట డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు,

ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకం గెలుచుకుందని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రాష్ట్రంలో ప్రజల జీవన విధానం మారిపోయిందని, ప్రతి వర్గం, అభివృద్ధి పథంలో రాష్టం నడుస్తోంది. ఇప్పుడు ఆ అభివృద్ధి జూబ్లీహిల్స్‌కి చేరాలంటే మన అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని,నవీన్ యాదవ్ ప్రజల్లో పెరిగిన నాయకుడు. ఆయనకు,ప్రతి ఇల్లు, ప్రతి వీధి తెలిసిన నాయకుడు, ఆయన గెలుపు అంటే జూబ్లీహిల్స్ గెలుపు. ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని, వేసిన ఓటు అభివృద్ధి కై నడుస్తుందని అన్నారు,కోసం ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి , చేగుంట మండల యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యూవజన నాయకులు సాయికుమార్ గౌడ్,మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ . ఎస్ ఐ కురిసెటి సత్యనారాయణ కి నివాళు లర్పించిన టిఆర్ఎస్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రిటైర్డ్ ఎస్సై కురిసేటి సత్యనారాయణ కి నివాళులు మధిర టౌన్ లో నడక బజారు నందు స్వగ్రామును రిటైర్డ్ ఎస్ఐ సత్యనారాయణ కి దశదిన కర్మ సందర్భంగా నివాళులర్పించిన టిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్ బండి రామారావు తిమ్మినేని పాలెం డీలర్ బండియాకుబు కళాకారులు తట్టుకునూరి పుల్లాచారి తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలు వేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## రాయల వారి నిశ్చయ తాంబూలాల వేడుకల్లో పాల్గొన్న తల్లాడ పాత్రికేయులు...



**తల్లాడ, నవంబర్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** మేజర్ పంచాయితీ ప్రముఖ గోల్డ్ షాప్ మండల అసోసియేషన్ అధ్యక్షులు రాయల గోవిందరావు మాధవి దంపతుల కుమార్తె డాక్టర్, మౌనికు డాక్టర్,అమర్ నాథ్ రెడ్డి ల నిశ్చయ తాంబూలాల కార్యక్రమం కల్లూరు పట్టణ నందు వై కే ఆర్ కన్వెన్షన్ హాలు నందు పెద్ద ఎత్తున అతిరథ మహారధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

ఈ నిశ్చయ తాంబూలాలు కార్యక్రమంలో భాగంగా తల్లాడ కు చెందిన పాత్రికేయులు, నారపోగు ప్రసాద్, రవి, నరసింహారావు, ప్రేమ్, నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు.

## బ్రీత్ ఆనలైజర్ ప్రామాణికం కాదా..

డ్రంకన్ డ్రైవ్‌ను అరికట్టేందుకు పోలీసులు బ్రీత్ అనలైజర్‌ను ప్రధానంగా వాడుతున్నారు. ఇప్పుడు దీన్ని చాలా కంపెనీలు, సంస్థలు కూడా వాడుతున్నాయి. ఉద్యోగులు, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ పరీక్షలు చేస్తుంటారు. అయితే దీనిపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక ఉద్యోగిని తీసేందుకు కేవలం ఈ పరీక్షలను ఆధారంగా చేసుకోవద్దని స్పష్టం చేసింది. తర్వాత పరీక్షలు నిర్వహించి ఉద్యోగం తీయడంపైనిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. బ్రీత్ అనలైజర్ పరీక్షలు ఆర్టీసీలో కూడా చేస్తున్నారు. ఉద్యోగానికి వచ్చిన వెంటనే డ్రైవర్, కండక్టర్లకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానం ఉన్న వారిని పక్కన పెడుతున్నారు. ఇలాంటి కేసులో ఏకంగా ఓ ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుపట్టింది. కేవలం బ్రీత్ అనలైజర్ పరీక్షతో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని తేల్చి చెప్పింది. రక్త పరీక్షలు ఇతర పరీక్షలు నిర్వహించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మదిరి డిపోకు చెందిన డ్రైవర్‌ను డిపో మేనేజర్ ఉద్యోగం నుంచి తొలగించారు. ఏప్రిల్ 25న తీసుకున్న ఈ నిర్ణయం వివాదాస్పదమైంది. మద్యం సేవించి ఉద్యోగానికి వచ్చారని, అంతే కాకుండా స్థానికంగా జరిగిన ధర్నాలో కూడా పాల్గొన్నారనే కారణంతో ఈ చర్యలు తీసుకున్నారు. తన వాదన వినకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడంపై ఆయన కోర్టును ఆశ్రయించారు. తనకు మద్యం అలవాటు లేకపోయినా బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని ఉద్యోగం నుంచి తీసేశారని పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసును విచారించిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బ్రీత్ అనలైజర్ పరీక్షలు కేవలం ప్రాథమిక ఆధారమేనని స్పష్టం చేశారు. వీటి ఆధారంగానే ఉద్యోగం నుంచి తీసేంత చర్యలు సరికాదని పేర్కొన్నారు. రక్త, మూత్ర నమూన పరీక్షలు చేసిన తర్వాత నిర్ధారించుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ డిపో మేనేజర్ తీసుకున్న చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు. అంతే కాకుండా ధర్నాలో చాలా మంది పాల్గొన్నప్పటికీ కేవలం ఒక వ్యక్తిపై తీసుకున్న చర్యలు కక్షపూరితంగా ఉన్నట్టు కనిపిస్తోందని కోర్టు అనుమానం వ్యక్తం చేసింది. అందుకే డిపో మేనేజర్ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసింది కోర్టు. తిరిగి డ్రైవర్‌ను ఉద్యోగంలో తీసుకోవాలని ఆదేశించింది.

## శ్రీదర్ బాబు కామెంట్స్ పై నెటజన్ల సెటైర్లు

ఆశ పడవచ్చు. కానీ ఆ ఆశకు హద్దు ఉండాలి.. అర్హత ఉండాలి. దానిని సాధించాలి అన్న తపన ఉండాలి. కష్టపడాలి. అందరినీ కలుపుకుపోవాలి. రాజకీయాల్లో నేతలకు ఆశలు ఎక్కువ. పదవీ వ్యామోహంతోపాటు,
సంపాదించాలి.. కీలక పదవులు అలంకరించాలని ఆశపడతుంటారు. చాలా మందికి అవి నెరవేరవు. కొందరికి అదృష్టంతో కలిసి వస్తాయి. అయితే ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆశలు చూస్తే మాత్రం అత్యాశేఅనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన చాలా హామీలు నెరవేర్చలేదు. ఇక హైడ్రా, ధాన్యానికి బోనస్, పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2,500 సాయం, విద్యార్థినులకుస్కూటీలు వంటివి అమలుకు నోచుకోలేదు. హైడ్రా హైదరాబాద్ వాసులను దెబ్బతీస్తోంది. ఇలాంటి తరుణంలో హస్తం నేతలు తాము రాబోయే 30 ఏళ్లు అధికారంలో ఉంటామని వ్యాఖ్యానించడం కొత్త చర్చకుదారితీసింది. మొన్నటి వరకు రేవంత్‌రెడ్డి పదేళ్లు నేనే సీఎం అని ప్రకటించారు. ఇప్పుడు మంత్రి శ్రీధర్‌బాబు 30 ఏళ్లు తమదే అధికారం అని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మాజీ క్రికెట్ కెప్టెన్‌మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవి గురించి 'మీడియాలోనే తెలిసింది, నాకు అధికారిక సమాచారం లేదు' అని చెప్పడం పార్టీలో అంతర్గత విభేదాలకు నిదర్శనం.శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోనిఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత, పార్టీ 'రైజింగ్ తెలంగాణ' విజన్‌తో ముందుకు సాగుతోంది. ఆరు హామీల అమలు, ఉద్యోగ నియామకాలు,పెట్టుబడుల ఆకర్షణ వంటి చర్యలు ప్రజల్లో బలం పెంచాయి. అయితే 30 ఏళ్లు అధికారం అత్యాశే అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బీజేపీ బలపడటం, బీఆర్ఎస్ పునరుద్ధరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈక్రమంలో హామీలు నెరవర్చేకపోవడం పెద్ద మైనస్.కాంగ్రెస్‌లో మంత్రులు బహిరంగంగా వ్యాఖలు వివాదాస్పదమవుతున్నాయి. దీనిపై శ్రీధర్‌బాబు స్పందిస్తూ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అని పేర్కొన్నారు. ఇది ఒకవైపుసానుకూలం.. మరోవైపు బలహీనత కూడా. కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలు. ఒకరి ఎదుగుదలను మరొకరు ఓర్వలేనంత ప్రజాస్వామ్యం. ఇలాంటి పార్టీ ప్రజలను ఆకట్టుకుని 30 ఏళ్లు అధికారంలో ఉండడం అంత ఈజీ
కాదు.తెలంగాణలో అధికార కాంగ్రెస్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. అంతర్గత విభేదాలు, విపక్షాల పునరుజ్జీవనం, ఆర్థిక సమస్యలు. బీఆర్ఎస్ యువతను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. బీజేపీ జాతీయ అంశాలతోబలపడుతోంది. అయితే, యువత ఉద్యోగాలు, మహిళల సాధికారత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వంటివి పార్టీని బలపరుస్తాయి. శ్రీధర్ బాబు వంటి నాయకులు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, ఏకత్వాన్ని కాపాడితే, ఈ కల
సాధ్యం కావొచ్చు. కానీ రాజకీయ చరిత్ర చూస్తే, దీర్ఘకాలిక ఆధిపత్యం పాలసీలపై ఆధారపడి ఉంటుంది, వ్యక్తిగత వ్యాఖ్యలపై కాదు.శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని ధైర్యాన్ని చూపిస్తున్నాయి, కానీ అవి పరీక్షలసూచనలు కూడా. 30 ఏళ్లు ఆధిపత్యం కలలు కాకుండా నిజమవ్వాలంటే, అంతర్గత ఏకత్వం, పారదర్శకత, ప్రజా సంక్షేమం మీద దృష్టి పెట్టాలి. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటారు %–% కాంగ్రెస్ దాన్ని అందిస్తే,ఈ కల నిజమవుతుంది. లేకపోతే, రాజకీయాల్లో ఆర్పు తప్పదుద

## భట్టి నియోజకవర్గంలోనే ఎందుకు హత్యలు జరుగుతున్నాయి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై ఖమ్మం జిల్లా సీపీఎం నాయకుడు పోతునేని సుదర్శన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. భట్టి నియోజకవర్గంలోనే ఎందుకు హత్యలు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ జరిగిన మూడుహత్యలు చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులే.. ఎందుకు నువ్వు వాళ్ళని వెనక వేసుకొని తిరుగుతున్నావని నిలదీసారు. భట్టి విక్రమార్క జాగ్రత్త.. ఖబడ్దార్. నేను ఉపముఖ్యమంత్రిగా ఉన్నాను, అధికారంలో ఉన్నాను,సీపీఎం నాయకులను లేకుండా చేస్తాను అంటే ఊరుకునేది లేదు. హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మధిర నియోజకవర్గంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా అని అయన ప్రశ్నించారు.

## నవంబర్ 4 న మరో అల్పపీడనం !

**విశాఖపట్నం** :నవంబర్ 4న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం వుంది. అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయి. అల్పపీడన ప్రభావంతో మళ్లీ భారీ వర్షాలు పడే అవకాశం వుంది. అక్టోబర్,నవంబరుల్లోనే తెలుగు రాష్ట్రాలపై తుఫాన్ బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే.

# మావోయిస్టుల దగ్గర 400 కోట్లు... 400 కేజీల బంగారం





**హైదరాబాద్, నవంబర్ 1, :** ఆపరేషన్ కగార్ తర్వత మావోయిస్టులు వరుసగా లొంగిపోతుండటంతో.. వారి దగ్గరున్న కోట్ల నగదు, ఆస్తులు ఎక్కడున్నాయోనని ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ నగదును బంగారం రూపంలోకి మార్చి ఉంటారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాదాపు 400 కేజీల బంగారం, రూ.400 కోట్ల నిధులు మావోల వద్ద ఉన్నాయని అంచనా. ఈ నిధుల గుట్టు రట్టు చేసే పనిలో ఈడీ, ఎన్ఐఏ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆపరేషన్ కగార్ వల్ల ముఖ్య మావోయిస్టు నేతల నుంచి సాధారణ దళ సభ్యుల వరకు చాలా మంది లొంగి పోతున్నారు. ప్రస్తుతం దేశంలో మావోయిస్టుల సంఖ్య తగ్గుతున్న తరుణంలో అనేక ప్రశ్నలు, అనుమానాలు తెర మీదకు వస్తున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి ఇన్నాళ్లు మావోయిస్టులు సేకరించిన కోట్ల రూపాయల నగదు , ఆస్తులు ఎక్కడ.. ఎవరి ఆధీనంలో ఉన్నాయి.. డంపుల
మాటేమిటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు మరో ఆసక్తికర వార్త తెగ ప్రచారం అవుతోంది. అది ఏంటంటే.. మావోయిస్టులు సేకరించిన వందల కోట్ల రూపాయల నగదును కరోనా సమయంలో బంగారం రూపంలోకి మార్చారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. మావోల వద్ద దాదాపు 400 కేజీల బంగారం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఇదంతా ఎక్కడ ఉంది.. ఎలా భద్రపరిచారు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.గతంలోమావోలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఒడిశా, మహారాష్ట్ర, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్‌లోని కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తల నుంచి భారీ స్థాయిలోపార్టీ ఫండ్ వసూలు చేశారు. ఆ మొత్తాన్ని కేంద్ర కమిటీకి పంపిస్తుంటారు. అలానే మావోయిస్టు పార్టీకి నిధుల సేకరించేందుకు గాను పెద్ద స్థాయిలో నెట్ వర్క్ ఉందన్న విషయం జాతీయ విచారణ సంస్థ(ఎన్ఐఏ) దర్యాప్తులో వెలుగు చూసింది. ఇప్పుడు మావోయిస్టులకు నిధులు అందకుండా పూర్తి స్థాయిలో కట్టడి చేసినా సరే వారి వద్ద ఉన్న నిధులతో మరో ఐదారు సంవత్సరాలు పార్టీని నడపొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ అప్పటి వరకు మావోలు బతికి ఉండే అవకాశం లేక.. వరుసగా లొంగిపోతున్నారు.మావోయిస్టులు తమకు అందిన డబ్బును రెండు రకాలుగా మార్చినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. ప్రధానంగా పార్టీ సానుభూతిపరులు,వారి కుటుంబ సభ్యులు, బంధువుల పేరటి బ్యాంక్ అకౌంట్స్ తెరిచి వాటిల్లో డిపాజిట్ చేయడంతో పాటు.. కొందరి పేరు మీద కంపెనీలు.. మరి కొన్ని సార్లు డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు జమ చేశారని తెలుస్తోంది. మిగిలిన నగదును బంగారం రూపంలోకి మార్చేశారని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం మావోయిస్టు పార్టీ దగ్గర.. దాదాపు రూ.400 కోట్ల నిధులు ఉంటాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలానే 400 కేజీల బంగారం నిల్వలు కూడా ఉండొచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఆ బంగారం అంతా అడవుల్లోని డంపుల్లో ఉందా.. లేదంటే బయట ఎక్కడైనా దాచారా అనే అనే అంశంపై కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు దృష్టి సారించాయి. ఇప్పటికే ఈడీ అధికారులు పలు రాష్ట్రాల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఖాతాలో భారీ ఎత్తున నగదు డిపాజిట్ చేసినట్లు గుర్తించారు. అలానే లొంగిపోతున్న మావోయిస్టుల తమ దగ్గర
ఉన్న ఆయుధాల గురించే కాక నగదు గురించి కూడా లెక్కలు చెప్పాకే బయటకు వస్తున్నారని తెలుస్తోంది.

# ఒక్కొక్కరుగా దూరమౌతున్న మంత్రులు




**హైదరాబాద్ నవంబర్ 1 , :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల మధ్య పొసగని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఉన్న 15 మంది మంత్రుల్లో సగం మంతి రేవంత్ పట్ల అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. కొంత మందిఆయనపై నేరుగా విమర్శలు చేస్తున్నారు. మరికొంత మంది పరోక్షంగా రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరిలో చాలా మంది మంత్రులు రేవంత్ రెడ్డికి సన్నిహితులే. మరి ఇప్పుడెందుకు దూరం అయ్యారుఅంటే..అందరి దగ్గర నుంచి ఒకటే సమాధానం వినిపిస్తుంది. అదే కోటరీ. రేవంత్ రెడ్డి చుట్టూ ఎప్పుడూ ఉండే కొంత మంది వ్యక్తుల వల్ల.. ఆయనకు మంత్రులు దూరమైపోతున్నారని చెబుతున్నారు. ఈ విషయాన్నిరేవంత్ గుర్తించడం లేదని అంటున్నారు. కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు లతో పాటు తాజాగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ముఖ్యమంత్రిపై అసంతృప్తిగా ఉన్నారనిప్రచారం జరుగుతోంది. సినీ కార్మికుల అభినందన సభకు కోమటిరడ్డిని ఆహ్వానించలేదు. సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న తనకు సమాచారం లేకుండా రేవంత్ సన్మానం చేయించుకోవడం ఏమిటని ఆయన అసంతృప్తివ్యక్తం చేశారు. కొండా సురేఖ తన ఓఎస్డీ సుమంత్ విషయంలో.. తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆమె కుమార్తే నేరుగా సీఎంపై చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఓ టెండర్ విషయంలో జూపల్లి కృష్ణారావు
పంచాయతీ పెట్టుకున్నారు. వీరంతా చెప్పే మాట ఒక్కటే.. నేరుగా రేవంత్ కాకపోయినా.. ఆయన చుట్టూ వారి వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అయినా.. జూపల్లికృష్ణారావు అయినా..కొండా సురేఖ అయినా అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. తమను అవమానిస్తున్నారని చెబుతోంది.. నేరుగా సీఎం రేవంత్ రెడ్డిపై కాదు. ఆయన చుట్టూ ఉన్న మనుషులపై. సీఎంగా ఉన్న వ్యక్తి చుట్టూపనులు చేపట్టడానికి కొంత మంది ఉంటారు. వారు సీఎంవోను మించి ఎక్కువ పెత్తనం చెలాయిస్తే అసలు సమస్యలు ప్రారంభమవుతాయి. సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ అలాంటి వారు కొందరు ఉన్నారని చాలా రోజులుగాప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఇద్దరి నేతల పేర్లు ఎక్కుగా ప్రచారంలోకి వస్తున్నాయి. వారిలో ఒకరు వేం నరేందర్ రెడ్డి, మరొకరు రొహిన్ కుమార్ రెడ్డి. నరేందర్ రెడ్డికి సీఎం సలహాదారుగా అధికారిక పదవి ఉంది.రోహిన్ రెడ్డికి అలాంటి పదవి ఏమీ లేదు. కానీ అన్ని విషయాల్లోనూ వీరు జోక్యం చేసుకుంటున్నారని.. బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి. కొండా సురేఖ కుమార్తె రొహిన్ రెడ్డి గురించి చేసిన ఆరోపణలుసంచలనం సృష్టించాయి. ఆయనే సినీ పరిశ్రమ వ్యవహారాలను చూసుకుని కోమటిరెడ్డిని లైట్ తీసుకుంటున్నారని అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి వివిధ మంత్రిత్వశాఖలు చేయాల్సిన పనులను.. తన సన్నిహితులకు..
అదీకూడా అధికారం లేని వారికి చేయమని పురమాయించడం వల్లనే ఇన్ని సమస్యలు వస్తున్నాయని.. వారు రాజ్యంగేతరశక్తులుగా మరి చిక్కులు తెచ్చి పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. గతంలో మంత్రిగా ఉన్న పొంగులేటి..రేవంత్ రెడ్డి చుట్టూ ఎక్కువగా కనిపించేవారు. కానీ ఇప్పుడు ఆయనకు బదులుగా.. ఇతరులు కనిపిస్తున్నాయి. ఆ కోటరీతో వస్తున్న సమస్యల వల్ల సీఎం
ఇమేజ్ దెబ్బతింటోందన్న అభిప్రాయం కూడా ఉంది. రాజకీయాల్లో ముఖ్య పదవుల్లో ఉండే వారి బలహీనత ఏమిటంటే.. తన చుట్టూ ఉన్న కోటరీపై బయట నుంచి చాలా విమర్శలు వస్తున్నా చర్యలు తీసుకోలేరు. ఎందుకంటే వారిని తన నుంచి దూరం చేయడానికి చేస్తున్నారేమో అని వారనుకుంటారు. అలాగని తన చుట్టూ ఉన్న వారు చేస్తున్న పనులు ఆయన దృష్టికి పూర్తిగా రావు. దాని వల్ల అసలు నష్టం జరిగిన తర్వాతనే తెలుసుకోగలుగుతారు. ఏపీలో సీఎం జగన్ అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారని.. ఒకప్పుడు కోటరీలో భాగంగా ఉండి.. తర్వాత కోటరీ కారణంగానే కనిపించకుండా పోయిన విజయసాయిరెడ్డి బాధపడ్డారు. ఇప్పుడురేవంత్ కడా అదే అనుభవంతో జాగ్రత్తపడాలని ఎక్కువ మంది సలహాలిస్తున్నారు. మరి రేవంత్ కు ఈ అంశంపై స్పష్టత ఉందో లేదో మరి.

# అదీ సజ్జనార్ సార్ అంతే
# ఎస్ ఐను అడ్డంగా బుక్ చేసిన పోలీస్ బాస్



**హైదరాబాద్, నవంబర్ 1, :** చేనుకు రక్షణగా కంచె ఉండాలి. కానీ కంచె చేనును వేయకూడదు. అలాంటి పని ఈ ఎస్ఐ చేశాడు. సమాజానికి కంటగింపుగా మారిన వ్యక్తిని కాపాడాడు. మోసాలు చేసి వేల కోట్లు సంపాదించిన వ్యక్తిని వదిలిపెట్టి.. ఖాకీ చుక్కకూ ఉన్న మర్యాదను నాశనం చేశాడు. సమాజంలో పోలీసులకు ఉన్న గౌరవాన్ని పోగొట్టాడు. కానీ చివరికి ఆ ఖాకీ దొరికిపోయాడు. అయితే ఈ వ్యవహారంలో అనేక మలుపులు చోటుచేసుకున్నాయి. ఇంతకీ ఆ దొంగ ఖాకీ ఎలా దొరికాడంటే..ఓ వ్యక్తి దాదాపు 3,000 కోట్ల ఆర్థిక నేరానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ నుంచి ముంబై వెళ్ళిపోయాడు. ఈ క్రమంలో అతడిని హైదరాబాద్ తీసుకురావడానికి పోలీసులు టాస్క్ ఫోర్స్ బృందాన్ని ముంబై పంపించారు. అక్కడికి వెళ్ళిన తర్వాత ఆ టాస్క్ ఫోర్స్ బృందంలో ఉన్న ఎస్ఐ శ్రీకాంత్ ఆలోచన మరో విధంగా మారింది. ఏకంగా దొంగకు సద్దికూడు మాయడానికి సిద్ధమయ్యాడు. అంతేకాదు అతని
ద్వారా డబ్బులు తీసుకొని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశాడు.వాస్తవానికి ఆ నేరస్థుడిని ముంబైలో పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం హైదరాబాద్ తీసుకుని వస్తుండగా శ్రీకాంత్ అడ్డగోలు వ్యవహారానికి పాల్పడ్డాడు. ఆ ఆర్థిక నేరగాడితో రెండు కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంతేకాదు అతడిని ముంబై తీసుకొస్తుండగా శ్రీకాంత్ వదిలేసాడు.రెండు కోట్లను శ్రీకాంత్ పై అధికారులకు కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. శ్రీకాంత్ తో పాటు అధికారుల పాత్ర పై పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపారు. తుది నివేదికను సిపి సజ్జనార్ కు అందజేయడంతో.. ఆయన సదరు ఎస్ఐపై చర్యలు తీసుకున్నారు. అతడిని సస్పెండ్ చేయడంతో
పాటు.. అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఆ ఆర్థిక నేరగాడిని హైదరాబాద్ తీసుకొస్తుండగా ఎస్ఐ శ్రీకాంత్ పోలీసులను ఏ మార్చాడు. తాను మాత్రం నిందితుడితో వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నాడు. మిగతా పోలీసులను వేరే వాహనంలో పంపించాడు. రెండు వాహనాలకు దాదాపు 30 కిలోమీటర్ల దూరం ఉండే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నాడు. వస్తుండగానే ఆర్థిక నేరగాడు కుటుంబ సభ్యులకు ఎస్ఐ ఫోన్ చేశాడు.ఓ హోటల్ వద్దకు వచ్చి రెండు కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఆర్థిక నేరగాడి కుటుంబ సభ్యులు హోటల్ వద్దకు వచ్చి రెండు కోట్లు ఇచ్చి వెళ్లిపోయారు. ఆ తర్వాత నిందితుడిని ఎస్ఐ వదిలిపెట్టాడు. అంతేకాదు తాను హోటల్ వద్ద వాహనం ఆపినప్పుడు అతడు పారిపోయాడని ఉన్నతాధికారులకు చెప్పాడు. ఈ విషయం డిపార్ట్మెంట్ అధికారులకు అనుమానంగా అనిపించడంతో ఎంక్వయిరీ మొదలుపెట్టారు. అన్ని విధాలుగా పరిశీలించి ఆర్థిక నేరగాడి కుటుంబ సభ్యుల వద్ద డబ్బులు తీసుకొని వదిలేసాడని నిర్ధారణకు వచ్చారు. శ్రీకాంత్ 2020 బ్యాచుకు చెందిన అధికారి. అయితే అతడు కొంతకాలంగా అక్రమాలకు
పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.
రూ.3 వేల కోట్ల ఆర్థిక నేరం చేసిన నిందితుడిని రూ.2 కోట్లు తీసుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌పై సస్పెండ్
శ్రీకాంత్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సీపీ సజ్జనార్
ఆర్థిక నేరస్తుడిని ముంబయిలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొస్తుండగా, రూ.2 కోట్ల డీల్

# విటమిన్ సి వల్ల అసలు మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..?

మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాల్లో విటమిన్ సి కూడా ఒకటి. దీని వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అందరికీ తెలుసు. అయితే కేవలం ఇదే కాదు, ఇంకా అనేక రకాల పనులకు కూడా మనకు విటమిన్ సి అవసరం అవుతుంది. విటమిన్ సి మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. ఇది కణజాలాలకు మరమ్మత్తులు చేస్తుంది. కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎంజైమ్‌ల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారేలా చేస్తుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా విటమిన్ సి మనకు ఎన్నో రకాలుగా ఉపయోగం పడుతుంది. ఇది నీటిలో కరిగే విటమిన్. కనుక శరీరం ఈ విటమిన్‌ను నిల్వ ఉంచుకోలేదు. కాబట్టి ఈ విటమిన్‌ను మనం రోజూ తప్పనిసరిగా శరీరానికి అందించాల్సి ఉంటుంది.




**విటమిన్ సి లోపం ఉంటే..**

విటమిన్ సి లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. సాధారణంగా విటమిన్ సి ని మనం రోజూ మనుకు తెలియకుండానే తీసుకుంటాం. ఇది అనేక ఆహారాల్లో ఉంటుంది. కనుక విటమిన్ సి లోపం రాదు. కానీ కొందరు రోజూ ఒకేలాంటి ఆహారం తింటారు. అలాంటి వారితోపాటు మహిళల్లో విటమిన్ సి లోపం వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. శరీర మానసిక స్థితిలో సైతం మార్పులు వస్తాయి. బరువు తగ్గుతారు. కీళ్లు, కండరాల నొప్పులు ఉంటాయి. సులభంగా గాయాలు అవుతుంటాయి. పుండ్లు త్వరగా మానవు. దంతాలు, చిగుళ్ల సమస్యలు ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుంది. జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. జుట్టు చివర్లు చిట్లిపోతాయి. చర్మం పొడిబారి కాంతిహీనంగా కనిపిస్తుంది. ఇలా విటమిన్ సి లోపం ఉన్నవారిలో పలు లక్షణాలు కనిపిస్తాయి.

**రోజుకు ఎంత కావాలి..?**

విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకుంటే హైబీపీ తగ్గుతుంది. మూత్ర విసర్జన సాఫీగా అవుతుంది. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త నాళాల గోడలపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. మన శరీరం మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను సరిగ్గా శోషించుకోవాలంటే అందుకు విటమిన్ సి అవసరం అవుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే విటమిన్ సి అవసరం అవుతుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ విటమిన్ సి పనిచేస్తుంది. ఇక విటమిన్ సి మనకు వయస్సును బట్టి నిర్దిష్టమైన మోతాదులో రోజూ అవసరం అవుతుంది. సాధారణంగా విటమిన్ సి 18 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారికి అయితే రోజుకు 40 నుంచి 60 మిల్లీగ్రాములు అవసరం అవుతుంది. అదే 18 ఏళ్లకు పైబడిన వారికి అయితే రోజుకు 90 మిల్లీగ్రాములు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు రోజుకు 120 మిల్లీగ్రాముల విటమిన్ సి అవసరం అవుతుంది.

**వేటిని తినాలి..?**

విటమిన్ సి మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. ఇది మనం రోజూ తినే కూరగాయలు, ఆకుకూరల్లో అధికంగా ఉంటుంది. అలాగే సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా తినవచ్చు. నారింజ పండ్లు, నిమ్మ, ఉసిరి, గ్రేప్ ఫ్రూట్, ద్రాక్ష, కివి పండ్లు, క్యాప్సికం, టమాటా, వెల్లుల్లి, పైనాపిల్, బొప్పాయి, పచ్చి బఠానీలు, అరటి పండ్లు, యాపిల్, కొత్తిమీర, పుదీనా, క్యాబేజీ, బ్రోకలీ, కాలిఫ్లవర్ వంటి పండ్లు, కూరగాయలను అధికంగా తింటుంటే విటమిన్ సి ని పొందవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

# వికారంగా ఉంటూ వాంతులు వచ్చినట్లు అనిపిస్తుందా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!

వికారంగా ఉండడం లేదా వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి సమస్యలు సాధారణంగా మనకు అప్పుడప్పుడు వస్తుంటాయి. గర్భిణీలకు అయితే ఈ సమస్యలు సహజంగానే ఉంటాయి. కానీ వికారం, వాంతులు అనేవి కేవలం గర్భిణీలకే కాదు, అందరికీ అప్పుడప్పుడు వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారికి, ఫుడ్ పాయిజన్ అయినప్పుడు, ఫుడ్ అలర్జీలు ఉన్నవారు పడని ఆహారం తిన్నప్పుడు, కలుషితమైన ఆహారం లేదా ద్రవాలను తీసుకున్నప్పుడు, పలు రకాల మందులను వేసుకున్నప్పుడు, పలు ఇతర కారణాల వల్ల కూడా ఈ సమస్యలు వస్తుంటాయి. అయితే ఈ సమస్యల నుంచి బయట పడేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో పదార్థాలతోనే సహజసిద్ధంగానే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అందుకు కొన్ని చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.



**అల్లం, పుదీనా రసం..**

వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి సమస్యలు ఉంటే అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి వికారం, వాంతులు తదితర సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. అల్లం రసం తీసుకోవడం వల్ల వికారం నుంచి బయట పడవచ్చు. వాంతులు అవకుండా అడ్డుకోవచ్చు. రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసం సేవిస్తుండాలి. దీని వల్ల ఆయా సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పుదీనా ఆకుల రసాన్ని సేవించడం వల్ల కూడా ఎంతో ఉపశమనం లభిస్తుంది. పుదీనాలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు నొప్పి, వాంతులు, వికారం సమస్యలను తగ్గిస్తాయి. పుదీనా ఆకుల రసాన్ని ఒక టీస్పూన్ చొప్పున రోజుకు 3 పూటలా భోజనం చేసిన అనంతరం సేవిస్తుండాలి. దీంతో ఆయా సమస్యలు తగ్గుతాయి.

**విటమిన్ బి6..**

విటమిన్ బి6 ఉన్న ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, చికెన్, కోడిగుడ్లు, సోయాబీన్, తృణ ధాన్యాలు, కూరగాయల్లో లభిస్తుంది. ఈ ఆహారాలను తీసుకుంటున్నా కూడా వాంతులు, వికారం సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా గర్భిణీలకు ఎంతో మేలు జరుగుతుంది. ఇక మనం తరచూ ఉపయోగించే నిమ్మకాయలు కూడా ఈ సమస్యల నుంచి మనల్ని బయట పడేలా చేస్తాయి. నిమ్మకాయలను దగ్గర పెట్టుకుని ఎప్పుడూ వాసన పీలుస్తుండాలి. దీని వల్ల వికారం సమస్యను తగ్గించుకోవచ్చు. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి తాగుతున్నా కూడా సమస్యలు తగ్గుతాయి. ఇలా రోజుకు 3 సార్లు తాగవచ్చు.

**వీటిని తీసుకోవాలి..**

వాంతులు, వికారం వంటి సమస్యలు ఉన్నవారు అరటి పండ్లను తింటుంటే ఉపయోగం ఉంటుంది. పుచ్చకాయలు, తర్బూజాలను కూడా తినవచ్చు. వీటి జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. చికెన్ లేదా వెజిటబుల్ సూప్‌ను సైతం తాగవచ్చు. ఇవి కూడా ఆయా సమస్యల నుంచి బయట పడేలా చేస్తాయి. ఇక ఈ సమస్యలు ఉన్నవారు నూనె పదార్థాలను తినకూడదు. కారం, మసాలాలు, ఘాటైన వాసన కలిగిన ఆహారాలు, తియ్యని పదార్థాలు, టీ, కాఫీ, మద్యం వంటి ఆహారాలు, పానీయాలను తీసుకోకూడదు. తిన్న వెంటనే నిద్రించకూడదు. కాసేపు వాకింగ్ చేస్తే మంచిది. ఒకేసారి అతిగా కాకుండా కొద్ది కొద్దిగా ఎక్కువ సార్లు తినడం అలవాటు చేసుకోవాలి. ఈ చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకుంటుంటే వాంతులు, వికారం సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.



# జీడిపప్పుతో పాలను ఇలా తయారు చేసి రోజూ తాగండి..

జీడిపప్పును మనం తరచూ తింటూనే ఉంటాం. వీటిని తీపి పదార్థాల తయారీలో వాడుతారు. మసాలా వంటకాల్లోనూ జీడిపప్పును వేస్తుంటారు. దీని వల్ల వంటకాలకు చక్కని రంగు, రుచి వస్తాయి. జీడిపప్పును నేరుగా లేదా వేయించుకుని కూడా తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. అయితే ఈ పప్పును తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. కనుక రోజూ ఈ పప్పును గుప్పెడు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అయితే జీడిపప్పును నేరుగా కాకుండా వీటితో పాలను తయారు చేసి కూడా తీసుకోవచ్చు. జీడిపప్పు పాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. జీడిపప్పు పాలను రోజూ ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీడిపప్పును రోజూ నేరుగా తినలేమని అనుకునేవారు వీటితో పాలను తయారు చేసి రోజూ తాగితే ఎంతో లాభం ఉంటుందని అంటున్నారు.

**హైబీపీ ఉన్నవారికి..**

జీడిపప్పుల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక జీడిపప్పు పాలను రోజూ సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీడిపప్పులో మెగ్నిషియం, పొటాషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, కాపర్, విటమిన్ కె, క్యాల్షియం, విటమిన్ డి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**కంటి ఆరోగ్యానికి..**

జీడిపప్పులో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటిలోని రెటీనాను రక్షిస్తాయి. దీని వల్ల కళ్లలోని కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. జీడిపప్పు పాలలో కాపర్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. జీడిపప్పు పాలలో జింక్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. జీడిపప్పు పాలలో అధికంగా ఉండే ఐరన్, కాపర్ ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో రక్తహీనత తగ్గుతుంది.

**ఇలా తయారు చేయాలి..**

ఇక జీడిపప్పు పాలను ఇంట్లోనే ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. బయట మార్కెట్‌లో లభించే జీడిపప్పు పాలను తాగాల్సిన పనిలేదు. జీడిపప్పు పాలను తయారు చేసేందుకు గాను 1 కప్పు జీడిపప్పు, 4 కప్పుల నీళ్లు, పప్పును నానబెట్టేందుకు మరి కొన్ని నీళ్లు, చిటికెడు సముద్రపు ఉప్పు, ఒక టీస్పూన్ తేనె (రుచి కోసం) తీసుకోవాలి. ముందుగా జీడిపప్పును నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. లేదా కనీసం 4 గంటలపాటు అయినా నానబెట్టాలి. తరువాత వాటిని తీసి 4 కప్పుల నీళ్లను పోసి అందులోనే ఉప్పు, తేనె వేసి కలిపి ఆ మిశ్రమాన్ని బ్లెండర్‌లో వేసి మెత్తగా పట్టుకోవాలి. దీంతో క్రీమ్ లాంటి మెత్తని పేస్ట్ లా ఉండే పాలు రెడీ అవుతాయి. అవసరం అనుకుంటే ఇంకొన్ని నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా జీడిపప్పు పాలను తయారు చేసి గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ పాలను తాగవచ్చు. ఈ పాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనంతరం సేవిస్తే ఎంతో ఫలితం ఉంటుంది. ఇలా జీడిపప్పు పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



త్రిధా చౌదరి ఫ్యాషన్‌ని చాలా శ్రమ లేకుండా చేస్తుంది

# నీలి చీరలో మృణాల్ అందాల మాయ



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకుపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫోటోలను షేర్ చేసింది.రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది.

"దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది. ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు.మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది.'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది.ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది.

హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్ 2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది. ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.

# రష్మిక ధాంపత్య జీవితం అందంగా..అద్భుతంగా!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఇండస్ట్రీ కి అనుకోకుండా వచ్చింది. ఊహించని విధంగా పెద్ద స్టార్ అయింది. నటిగా పాన్ ఇండియాను ఏల్తుందని కనీసం కలలో కూడా అనుకుని ఉండదు. అలా రష్మిక కు ఊహించని జీవితాన్ని చిత్ర పరిశ్రమ అందించింది. ఇంకొన్నేళ్ల పాటు రష్మిక కెరీర్ కు తిరుగుండదు. బాలీవుడ్ లో కూడా తాను అనుకున్నది సాధించగలదు. ఆ హైట్స్ కు ఈజీగా చేరగలదు. మరి ఊహించని సినిమా జీవితమే ఇంత అద్భుతంగా ఉందంటే? పెళ్లి.. ఆ తర్వాత ధాంపత్య జీవితాన్ని ఇంకెంత అందంగా నిర్మించుకుంటుంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు.

**వివాహం అనంతరం అద్భుతంగా:**

రష్మిక ఇప్పటికే లవ్ లో ఉంది. తెలుగు నటుడు విజయ్ దేవరకొండతో అమ్మడికి నిశ్చితార్థం కూడా జరిగింది. అయితే పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు? అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. ఈ ఏడాది నవంబర్ తో ముహూర్తాలు ముగుస్తున్నాయి. ఆ తర్వాత మళ్లీ పెళ్లి ముహూర్తాలు ఫిబ్రవరి నుంచి మొదలవుతున్నాయి. మరి ఆ ముహూర్తానికి కానిచ్చేస్తారా? ఇంకా సమయం తీసుకుంటారా? అన్నది చూడాలి. అయితే పెళ్లి తర్వాత జీవితం మాత్రం రష్మిక ఎంతో అదందంగా..అద్భుంతగా ప్లాన్ చేసుకుంటుందని ఆమె మాటల్ని బట్టి తెలుస్తోంది.

**కుటుంబం కోసం సిద్ధంగా:**

వివాహ బంధానికి తాను ఎంత ప్రాధాన్యత ఇస్తుందన్నది అమ్మడి మాటల్లో స్పష్టమవుతుంది. తాను ఇంకా తల్లిని కాలేదని...కానీ భవిష్యత్ లో పిల్లలు పుడతారని వారి కోసం ఇప్పటి నుంచే తాను ఓ ప్రణాళిక రెడీ చేసుకుని సిద్దమవుతున్నట్లు తెలిపింది. పిల్లలకు మంచి జీవితాన్ని ఇవ్వాలని...ఎదిగే క్రమంలో వారిని కంటికి రెప్పలా కాపాడుకునే ప్లాన్ తన వద్ద ఉన్నట్లు చెప్పుకొచ్చింది. రష్మిక ఫిట్ గా ఉంది..అందంగా ఉందని రోజు నెట్టింట చర్చ జరుగుతుంది. ఇదంతా కేవలం సినిమాల కోసమేనని అంతా అనుకుంటున్నారు.

**హబ్బీకి టెన్షన్ అవసరం లేదు:**

కానీ రష్మిక ఫిట్ గా ఉండటానికి మరో బలమైన కారణం ఆమె మాటల్లో బయట పడింది. పిల్లలు..కుటుంబ జీవితం కోసమే తాను శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉన్నట్లు చెప్పుకొచ్చింది. ఇప్పుడే ఇంత ప్లానింగ్ తో ఉంది అంటే? వివాహం అనంతరం కుటుంబ జీవితాన్ని రష్మిక ఇంకెంత అందంగా నిర్మించుకుంటుంది? అన్నది చెప్పాల్సిన పని లేదు. హబ్బీ బయట పనుల్లో ఎంత బిజీగా ఉన్నా? రష్మిక కూడా నటిగా ఎంత బిజీగా ఉన్నా? ఇంటి ఇల్లాలి బాధ్యతలు అంతే విధిగా నిర్వర్తించడానికి తానెప్పుడు సిద్దమే అన్నది ఆమె మాటల్లో స్పష్టమైంది.

